మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 6-09-2025 | సంపుటి : 14 | సంచిక :91 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 6-09-2025 | Volume :14 | Issue:91 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## ఫలించిన ప్రభుత్వ ప్రయత్నం..

## తెలంగాణకు యూరియా రాక..





**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వం చెప్పిన గుడ్ న్యూస్‌తో ఎట్టకేలకు రైతలకు యూరియా కష్టాలు తీరనున్నట్లు కనిపిస్తున్నాయి. యూరియాపై ప్రభుత్వం చేసిని కసరత్తుకు ప్రతిఫలంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియాను సరఫరా చేసింది. ఇవాళ(శుక్రవారం) రాష్ట్రానికి 11, 181 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..యూరియా సరఫరా పెరుగుతున్న నేపథ్యంలో రైతు వేదికల వద్ద అదనపు యూరియా సేల్ కౌంటర్లు ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 20 రోజులు.. రోజుకు 10,000 మెట్రిక్ టన్నుల చొప్పున రాష్ట్రానికి సరఫరా చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరినట్లు ఆయన చెప్పారు. రేపు మరో 9039 మెట్రిక్ టన్నులు యూరియా వస్తుందని పేర్కొన్నారు. %=ఖీజూ% మూత పడటంతో కేంద్రం దేశీయ తయారీ యూనిట్ల నుంచి కూడా అదనంగా 30,000 మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి కేటాయించడానికి కేంద్రం అంగీకరించినట్లు తెలిపారు.దీని వలన రాష్ట్రంలో ఎరువుల సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉంటుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. రామగుండం %=ఖీజూ% ఎరువుల కర్మాగారం నిలిచిపోయిన కారణంగా రాష్ట్ర రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోనికి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వెంటనే ఉత్పత్తి ఆరంభించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రులను కోరినట్లు చెప్పారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వచ్చే 3,4 రోజుల్లో యూనిట్ తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ పరిణామాలతో తెలంగాణలో ఎరువుల లభ్యత మరింత మెరుగుపడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

## విద్యాశాఖలో నూతన సంస్కరణలు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యను అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కార్పొరేట్ విద్య కంటే సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. టీచర్స్ డే సందర్భంగా శిల్పకళా వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు..

**ఉద్యమంలో టీచర్లది కీలకపాత్ర..**

తెలంగాణ ఉద్యమంలో టీచర్లది కీలకపాత్ర అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదం చేర్చింది టీచర్లే అని స్పష్టం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో కూడా ఉపాధ్యాయులది ముఖ్యమైన పాత్ర అని చెప్పుకొచ్చారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యమైనదని తెలిపారు. విద్యాశాఖలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. అందుకే విద్యాశాఖను తానే పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. టీచర్లను చిన్నచూపు చూసే ఆలోచన తమకు లేదన్నారు. తరచూ టీచర్ల సంఘాలతో చర్చలు జరుపుతున్నట్లు గుర్తు చేశారు.

**గత పదేళ్లుగా విద్యారంగం నిర్లక్ష్యం..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 8 ఏళ్లుగా టీచర్ల నియామకం చేపట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. గత పదేళ్లుగా టీచర్ల బదిలీలు జరగలేదని తెలిపారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. గత పాలకులు కేజీ టూ పీజీ ఉచిత విద్య అమలు చేయలేదని విమర్శించారు. గత పదేళ్ల విద్యను వ్యాపారంగా మార్చి సొమ్ముచేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. గతంలో గురుపూజోత్సవానికి సీఎం వచ్చారా..? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం గురుపూజోత్సవాన్ని ఎందుకు నిర్వహించలేదని నిలదీశారు.

**పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే..**

ప్రభుత్వ పాఠశాలల్లో 27 లక్షల మంది చదువుతున్నట్లు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 37 లక్షల మంది చదువుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చాక 3 లక్షల మంది విద్యార్థులు.. ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ బడుల్లోకి చేరారని హర్షం వ్యక్తం చేశారు. టీచర్లకు జీతాలు ఇవ్వడమే కాదు.. సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. %జూ=% ఫండ్స్ నుంచి స్కూల్స్‌కు అదనంగా రూ.130 కోట్లు ఇస్తున్నట్లు గుర్తు చేశారు. పేదల తలరాత మార్చేది చదువు ఒక్కటే నొక్కిచెప్పారు. స్కూళ్లలో పిల్లలతో కలిసి టీచర్లు కూడా మధ్యాహ్న భోజనం చేయాలని ఆయన సూచించారు.

**ఒండోసారి, మూడోసారి సీఎం అవుతా..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఓయూకు వీసీని కూడా నియమించలేదని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక సోషల్ జస్టిస్ విత్ మెరిట్‌తో వీసీని నియమించామని వివరించారు. విద్య, పేద పిల్లల పట్ల టీచర్లు బాధ్యతగా ఉండాలని సూచించారు. విద్యలో ప్రపంచ దేశాలతో మనం పోటీ పడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ కోసం కమిటీ వేసినట్లు చెప్పారు. మీరు బాగా పనిచేస్తే రెండోసారి, మూడోసారి సీఎం అవుతా అని.. చెప్పుకొచ్చారు. ఫామ్‌హౌస్‌లో ఉండను.. కష్టపడతా, మీరు కష్టపడి పనిచేయాలని ఉద్ఘాటించారు.

**ఒక్క గంజాయి మొక్క కూడా మొలవనివ్వను..**

పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని టీచర్లు గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలిసోతెలీకో కొంతమంది పిల్లలు డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చిన్నచిన్న పట్టణాలకు డ్రగ్స్ చేరుకుంటున్నాయని పేర్కొన్నారు. తప్పుదోవ పడుతున్న పిల్లలను దారిమళ్లించాలని టీచర్లకు సూచించారు. గంజాయి, డ్రగ్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ గడ్డపై ఒక్క గంజాయి మొక్క కూడా మొలవనివ్వను అని నొక్కిటచెప్పారు. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. తెలంగాణలో ఎక్కడ గంజాయి మొక్క మొలిచినా.. వాళ్ల సంగతి తేల్చేందుకే ఈగల్ ఫోర్స్ పనిచేస్తోందని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ పార్టీకి కేసీఆరే సుప్రీం: హరీష్‌రావు



**నమస్తే హైదరాబాద్ :** సెప్టెంబరు 5 బీఆర్ఎస్ పార్టీకి అధినేత కేసీఆరే సుప్రీం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఉద్ఘాటించారు. ఎవరి విషయంలోనైనా నిర్ణయం పార్టీదేనని స్పష్టం చేశారు. లండన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఇవాళ(శుక్రవారం) నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సేవ చేయడమే తనకు కేసీఆర్ నేర్పించారని నొక్కిచెప్పారు. మేడిగడ్డ మూడు పిల్లర్లు కుంగితే రేవంత్‌రెడ్డి సర్కార్ రాద్ధాంతం చేస్తోందని ధ్వజమెత్తారు. ఏడాదిన్నర నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. వానాకాలంలో విద్యుత్ డిమాండ్ ఉండదని చెప్పుకొచ్చారు. ఆ సమయంలో బాహుబలి మోటార్లతో నీటిని ఎత్తిపోసుకోవచ్చని తెలిపారు. హైడ్రాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుప్పకూలిందని విమర్శించారు. ఎన్నారైలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీష్‌రావు ప్రశ్నించారు.

## కవితను బీజేపీలోకి తీసుకోం



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబరు 5 బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన కల్వకుంట్ల కవితను తమ పార్టీలోకి తీసుకోబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. బీజేపీలో అవినీతిపరులకు చోటు లేదన్నారు. కవిత సస్పెన్షన్, రాజీనామా అంతా వారి కుటుంబ గొడవ అని, వాటిపై స్పందించాల్సిన అవసరం తమకు లేదని పేర్కొన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. అవినీతిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కవల పిల్లలు అని, రాష్ట్రాన్ని లూటీ చేసిన పార్టీని మరో పార్టీ కాపాడుతోందని ఆరోపించారు. సీబీఐ విచారణ ఒక్క మేడిగడ్డపై మాత్రమే కాకుండా మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై జరపాలని డిమాండ్ చేశారు. “సామాన్యులు, రైతులు, మధ్యతరగతి, యువతకు నేరుగా ఆర్థిక ఊరట కలిగించేలా జీఎస్టీ స్లాబ్‌లను సులభతరం చేసి ప్రధాని మోదీ చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. అత్యవసర వస్తువులపై పన్ను తగ్గింపును స్వాగతిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ ఏమీ సాధించలేక.. ప్రధాని మోదీపై విమర్శలు చేస్తోంది. మోదీ మాతృమూర్తిని దూషించేలా చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది” అని రాంచందర్‌రావు అన్నారు.

2లో

## ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు

**నమస్తే హైదరాబాద్ :** సుంకాలు, ఉక్రెయిన్ యుద్ధంపై భారత్, రష్యా, చైనాలతో యూఎస్ సంబంధాల్లో తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్, రష్యాలు చైనాకు లొంగిపోయాయని తన ‘ట్రూత్ సోషల్ ఫ్లాట్‌ఫాం’ లో వ్యాఖ్యానించారు. చైనాలోని టియాంజన్‌లో ఇటీవల ఎస్‌సీఓ సదస్సు జరగడం, అందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పాల్గొనడం, అగ్రనేతలు ముగ్గురు ద్వైపాక్షిక భేటీలు జరిపిన నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

2లో



## భూ భారతి అమలు కావాలంటే.. జీపీవోల పాత్ర కీలకం



హైదరాబాద్, సెప్టెంబర్ 05: రెవెన్యూ శాఖలో మెరుగైన సేవల కోసం గ్రామ పాలన అధికారుల(జీపీవో)ను నియమించినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో రెవెన్యూ సిబ్బందిది కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ‘కొలువుల పండుగ’ కార్యక్రమంలో భాగంగా గ్రామ పాలన అధికారుల(జీపీవో)కు సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తొలి సీఎం మన బతుకులు మారుస్తారని మనమంతా నమ్మామన్నారు. రెవెన్యూ ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరించిందంటూ గత కేసీఆర్ ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లుగా చిత్రీకరించిందని ఆయన విమర్శించారు.భూమికి, తెలంగాణ ప్రజలకు విడదీయరాని అనుబంధం ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. చరిత్రలో భూమి చుట్టు జరిగిన ఉద్యమాలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పోడు భూముల పంపిణీ చేసిందని గుర్తు చేశారు. గత పాలకులు భూములను కొల్లగొట్టేందుకే ధరణిని తీసుకొచ్చారని ఆరోపించారు. భూ సమస్యలు పరిష్కారం కాకుండా మిమ్మల్ని బలి పశువులను చేశారంటూ ప్రజలను ఉద్దేశించి

2లో

# కవితను బీజేపీలోకి తీసుకోం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందన్నారు. కేంద్రం సరఫరా చేసిన యూరియా బ్లాక్‌మార్కెట్‌కు తరలకుండా, దళారుల చేతికి అందకుండా చూడడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మహబూబ్‌నగర్‌లో కొంతమంది కాంగ్రెస్ నాయకులే యూరియా బస్తాలను ఎత్తుకుపోయినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. కాగా, జీఎస్టీ శ్లాబులు తగ్గించి మోదీ ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసిందంటూ బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

బీఆర్ఎస్‌కు దోచిపెడుతున్న గ్రానైట్ వ్యాపారులు: బండి

కరీంనగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతిని?ధి): గ్రానైట్ వ్యాపారులు బీఆర్ఎస్ పార్టీకి 20 ఏళ్లుగా డబ్బులు దోచి పెడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. వందల కోట్లు దోచి పెట్టారని, ఇంకెన్నాళ్లు దోచి పెడతారని ప్రశ్నించారు. గురువారం కరీంనగర్‌లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన కేంద్ర మంత్రిని గ్రానైట్ వ్యాపారులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సమాజానికి సేవ చేయాలన్న ఆలోచన మాత్రం మీకు రావడంలేదు. ఒక్కో గ్రానైట్ కటింగ్ ఫ్యాక్టరీ నుంచి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ నాయకులు రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు వసూలు చేశారు. 500 ఫ్యాక్టరీల నుంచి వసూలు చేసినట్లు సమాచారం ఉంది. వాటిని ఏం చేశారో చెప్పాలి" అని సంజయ్ అన్నారు.బీఆర్ఎస్‌కు దోచిపెడుతున్న గ్రానైట్ వ్యాపారులు: బండి

కరీంనగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతిని?ధి): గ్రానైట్ వ్యాపారులు బీఆర్ఎస్ పార్టీకి 20 ఏళ్లుగా డబ్బులు దోచి పెడుతున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. వందల కోట్లు దోచి పెట్టారని, ఇంకెన్నాళ్లు దోచి పెడతారని ప్రశ్నించారు. గురువారం కరీంనగర్‌లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన కేంద్ర మంత్రిని గ్రానైట్ వ్యాపారులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సమాజానికి సేవ చేయాలన్న ఆలోచన మాత్రం మీకు రావడంలేదు. ఒక్కో గ్రానైట్ కటింగ్ ఫ్యాక్టరీ నుంచి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ నాయకులు రూ.10 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు వసూలు చేశారు. 500 ఫ్యాక్టరీల నుంచి వసూలు చేసినట్లు సమాచారం ఉంది. వాటిని ఏం చేశారో చెప్పాలి" అని సంజయ్ అన్నారు.

# ట్రంప్ వివాదాస్పద వ్యాఖ్యలు

'భారత్, రష్యాలు చైనాకు లొంగిపోయినట్టు కనిపిస్తోంది. వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆకాంక్షిస్తున్నాను' అని ట్రంప్ తన పోస్ట్‌లో అన్నారు. మోదీ, పుతిన్, జిన్‌పింగ్ పక్కపక్కనే నడుస్తున్న తాజా ఫోటోను కూడా ఆయన తన పోస్టుకు జతచేశారు. భారత్ స్పందనిదే..

చైనాకు భారత్, రష్యా లొంగిపోయాయంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ ముక్తసరిగా స్పందించింది. దీనిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయదలచుకోలేదని ఎంఈఏ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ అన్నారు.

ఎస్‌సీఓ సదస్సుకు చైనా ఇటీవల ఆతిథ్యం ఇచ్చింది. పది సభ్యదేశాలు, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ సహా 20 ఆహ్వానిత నేతలు ఒకే వేదిక మీదకు వచ్చారు. ప్రాంతీయ శాంతి, సుస్థిరత పరిరక్షణ, ఐక్య, పటిష్ట గ్లోబల్ సౌత్ కోసం ఎస్‌సీఓ కలిసి పనిచేయాలని ప్రారంభోపన్యాసంలో జిన్‌పింగ్ అభిలషించారు.

# భూ భారతి అమలు కావాలంటే.. జీపీవోల పాత్ర కీలకం

ఆయన వ్యాఖ్యానించారు. ఆ పాపాలు బయటకు వస్తాయనే వీఆర్వో, వీఆర్ఏలను తొలగించారని వివరించారు.

ధరణి అనే భూతాన్ని అంతం చేస్తామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చామని.. అందుకు తగ్గట్టుగానే దానిని బంగాళాఖాతంలో కలిపేశామన్నారు. భూములు ఆక్రమించాలనుకున్న వారిని ప్రజలు తరిమికొట్టారని తెలిపారు. భూభారతి చట్టం పక్కాగా అమలు కావాలంటే జీపీవోల పాత్ర కీలకమని ఆయన స్పష్టం చేశారు.

ఏదో తప్పు జరిగిందని రెవెన్యూ వ్యవస్థను రద్దు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. చిన్న తప్పు జరిగితే వ్యవస్థ మొత్తాన్ని రద్దు చేస్తారా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. గత పాలకులు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయిందని వ్యంగ్యంగా అన్నారు. మరి కాళేశ్వరం కూలినందుకు బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా? అంటూ ఆ పార్టీ అగ్రనాయకత్వాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఈ వేదికగా నిలదీశారు.

## సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ లడ్డును 1,85,000కు గెలుచుకున్న దశరథ్ గౌడ్

**పోచారం సెప్టెంబర్ 5 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఓల్డ్ పోచారంలో సుభాష్ చంద్రబోస్ యూత్ ఆధ్వర్యంలో గత పది రోజులుగా పూజలందుకుంటున్న గణనాధుని లడ్డును చెరుకు దశరథ్ గౌడ్ 1,85,000 రూపాయలకు దక్కించుకోవడం జరిగింది.

దశరథ్ గౌడ్ మాట్లాడుతూ వేలంపాటలో లడ్డు గెలుచుకోవడం చాలా ఆనందంగా ఉందని, సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ కి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అని అన్నారు.

ఈ కార్యక్రమంలో బద్రి యాదగిరి రెడ్డి, సామర్ల కొండల్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్తిరెడ్డి, సురేష్, సిహెచ్ మధు బాల్ రెడ్డి ,మెట్టు భాస్కర్ రెడ్డి, బాలయ్య, అశోక్ రెడ్డి, శ్రీశైలం, లక్ష్మణ్, యుగంధర్, సుభాష్ చంద్రబోస్ కమిటీ మెంబర్లు, సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి

విద్యా వాలంటీర్స్ కి వేతనం ను అందించారు.

గురు బ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరహ : గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః








**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** ఉపాధ్యాయుల దినోత్సవం పునస్కరించుకొని పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి డా,, సర్వేపల్లి రాధాక్రిష్ణన్ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి ప్రైమరీ,హైస్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరికి పూలబొకే అందించి శాలువాతో సన్మానించి ఉపాధ్యాయుల పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని కొనియాడారు.

అనంతరం పాఠశాలలోని విద్యా వాలంటరిలకు కార్పొరేటర్ సాలరీ లను ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ సమక్షంలో అందించారు.

ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, 25వ డివిజన్ నాయకులు రవీందర్ రెడ్డి, విజయ్ కుమార్, యాదగిరి, శివరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ టాక్స్ తగ్గించినందుకు మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**ఘట్కేసర్ సెప్టెంబర్ 5 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ ఆదేశానుసారం ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు తొమిది మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్ రేట్లు భారీగా తగ్గించడంతో నిత్యవసర వస్తువులు ధరలు తగ్గినందుకు, మెడికల్, లైఫ్ ఇన్సూరెన్స్ పై జిఎస్టిగా పూర్తిగా ఎత్తివేశారు దీంతో దేశంలోని పేద మధ్యతరగతి ప్రజలకు భారీ లాభం చేకూరానున్న శుభ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మున్సిపల్ బిజెపి నాయకులు కార్యకర్తలు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండ్ల రామతీర్ధ, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

మహిపాల్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలకు జీఎస్టీ తగ్గింపు మంచి ఊరట ఇస్తుందని, పేదలకు ఇన్సూరెన్స్ అందుబాటులో ఉండడం అదృష్టకరమని అన్నాడు.

ఈ కార్యక్రమానికి భూత్ అధ్యక్షులు, మంగు రాధిక, కార్యదర్శి సిద్దిరాజ్, కోశాధికారి మెడబోయిన నరేష్, నందు శ్రీనివాసరావు, ఎర్రోళ్ల శ్రీరాములు, ఏనుగు మచ్చేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన బండి రమేష్



**నమస్తే హైదరాబాద్ కూకట్పల్లి):** తెలంగాణ రాష్ట్రంలో తొలి పెద్ద పండుగ అయిన వినాయక చవితి సందర్భంగా విగ్రహాల నిమజ్జనానికి రాష్ట్ర ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం జరగనున్న భారీ వినాయక విగ్రహాల నిమజ్జనాల నేపథ్యంలో కూకట్ పల్లి ఐడియల్ చెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను అయన శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్ల తీరును రమేష్ స్థానిక మున్సిపల్ అధికారులతో చర్చించారు.



నిమజ్జన సందర్భంలో వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ఇతర ఏర్పాట్లు చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు రమేష్ తెలిపారు.

## డీజే మరియు ప్యాడ్ బ్యాండ్ గణేష్ నిమజ్జనం లో వాడితే ఊరుకునేది లేదు




**ఘట్కేసర్ సెప్టెంబర్ 5 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎడబ్ల్యూఎస్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా డీజే నిర్వహిస్తున్నారు అన్న సమాచారంతో ఎస్ఐ ప్రభాకర్ వెళ్లి చూడగా రాత్రి సమయం 11 గంటలకు డీజే ఆపరేటర్ ధీరజ్, నిర్వాహకుడు తిరుపతి పై కేసు నమోదు చేసి బిజెపిని మరియు వాహనాన్ని సీజ్ చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని అన్నారు. వినాయకుని నిమజ్జనంలో డీజే ఉపయోగిస్తే ఆర్గనైజర్ తో పాటు డీజే ఆపరేటర్ల పై కఠిన చర్యలు ఉంటాయని ఎస్ హెచ్ బాలస్వామి తెలిపారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ప్రసాదం భక్తులకు అందజేసిన నీలారాపు రాజు మౌనిక



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన ఎస్ వి ఎస్ అగ్రి మాల్ షాప్ యజమాని నీలారాపు రాజు మౌనిక దంపతులు ప్రసాదం పంపిణీ భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా నీలరాపు రాజు మౌనిక మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఎస్ వి ఎస్ అగ్రి మాల్ యజమాని గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతికి ప్రత్యేక పూజలు చేస్తున్నామని తెలిపారు. భగవంతుడు ఆశీస్సులు ప్రజలకు అందరికీ ఎల్లవేళలా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నాం, ఈ కార్యక్రమంలోని, గ్రామ ప్రజలు తదితరులు,పాల్గొన్నారు

# ఉత్తమ కోర్టు డ్యూటీ పోలీసులుగా ప్రశంశ పత్రం అందుకున్న ధర్మసాగర్ పోలీసులు





**హనుమకొండ ,సెప్టెంబర్ 5 (నమస్తే హైదరాబాద్ ):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో లోని ముప్పారం గ్రామానికి చెందిన ఆలకుంట రాజు అతని భార్యను మంచం కోడుతో కొట్టి చంపగా ఆ కేసులో 18 మంది సాక్షులను కోర్టులో హాజరు పరిచినారు జిల్లా జడ్జి గారు నిందితుడు ఆలకుంట్ల రాజుకు 8 సంవత్సరాలు శిక్షను జిల్లా జడ్జి గారు విధించారు. ఇట్టి కేసులో కేసులో 18 మంది సాక్షులను కోర్టులో హాజరు పరిచి నిందితునికి శిక్ష పడేలా ప్రతిభ కనబరిచిన ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ జన్ను రమేష్, కోర్టు ప్రాసెస్ డ్యూటీ హెూంగార్డ్ అంబటి సుధాకర్ రాజు ఇరువురికి వారి విధులను ఎంతో బాధ్యతగా నిర్వహించినందుకు గాను వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంస పత్రము అందజేసినారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇరువురికి ప్రశంసా పత్రం అందజేస్తూ ఇకపై కూడా వారు వారి విధులను ఇంతే బాధ్యతగా నిర్వహించాలని చెబుతూ అభినందనలు తెలియజేశారు అలాగే ఇరువురికి ధర్మసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ నరసింహారావు మరియు పోలీస్ సిబ్బంది ఇరువురికి అభినందనలు తెలియజేశారు

# ఫ్యాబ్రికేషన్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దూలపల్లి ఇండస్ట్రీ ఏరియాలో ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ లో ఓనర్ రవి దగ్గర సన్నీ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేసేవారు.కొన్ని అనివార్య కారణాలవల్ల వేతనం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందువల్ల ఫ్యాబ్రికేషన్ వర్క్ మానేయడం జరిగింది. మొత్తం గత సంవత్సరం ఆగస్టు నెల లో కార్మికుడు సన్నీకి రావాల్సిన వేతనం 27,000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు ఫ్యాబ్రికేషన్ ఓనర్ రవి ని ఎంత అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు సన్నీ తమకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి. హుటాహుటిన ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ దగ్గరికి వెళ్లి ఓనర్ రవితో పలుమార్లు చర్చించి కార్మికుడికి మొత్తం రావాల్సిన వేతనం, 27,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. ఫ్యాబ్రికేషన్ కార్మికుడు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన రవి కి ప్రత్యేక



ధన్యవాదాలు, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల ను పూజిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.





నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్, తులసి నగర్ ఫేస్ 1, తులసి నగర్ ఫేస్ 2, ఆల్విన్ కాలనీ నల్లపోచమ్మ దేవాలయం, కాకతీయ నగర్, వెంకటపాపయ్య నగర్, ఆల్విన్ కాలనీ ఫేస్ 2, చంద్రమ్మ కాలనీ, మరెమ్మ నగర్, మహాత్మా గాంధీ నగర్, జన్మభూమి కాలనీ, సుభాష్ చంద్రబోస్ కాలనీ, ఇంద్రహిల్స్, ఆశా నగర్, తులసివనం, విజయ నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి సందర్శించి, గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

ఈ సందర్బంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడుహొవినాయకుడు అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని హొఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని హొదేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగహొవినాయకహొచవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియజేసారు.పండుగ ను చక్కటి వాతావరణం లో కుటంబసభ్యుల మధ్య హొఆనందదాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది. అదేవిదంగాహొవినాయకహొచవితిహొహొపండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ హొఅధికారులను ఆదేశించడం జరిగినది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు

మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అదేవిధంగా భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని, పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో అధికారుల నిర్లక్ష్యంతోనే నిన్న మున్సిపల్ కార్మికుని మృతి



నమస్తే హైదరాబాద: జిల్లా కేంద్రమైన ములుగులో మున్సిపల్ కార్మికుడు మైద%శీ% మహేష్ మృతికి అధికారులే వహించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) మహబూబాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆరోపించారు. మైదం మహేష్ మృతిపై నేడు తొర్రూరు మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో నిరసన తెలియజేశారు. అనంతరం రవి మాట్లాడుతూ ములుగు లోని మాధవరావు పల్లెకు చెందిన మైద%శీ% మహేష్ గతంలో గ్రామపంచాయతీ కార్మికుడిగా కొనసాగినప్పుడు మూడు నెలల వేతనం బకాయి ఉందని దాని చెల్లించమని అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన కనీసం పట్టించుకోలేదన్నారు. తన తోటి కార్మికులైన 109 మందికి వేతనాలు అందించి మహేష్ కు అందించని కారణంగా అప్పులోల్ల వేధింపులు కుటుంబ సభ్యుల అనారోగ్యానికి చికిత్స కోసం డబ్బులు లేకపోవడం,సంబంధిత అధికారులను పలుమార్లు వేడుకున్న వాళ్లు దయ లేని వాళ్ళుగా మారి మాట్లాడటంతో మహేష్ తీవ్ర మనస్థాపం గురయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్యకు పురికొలిపిన పరిస్థితులకు కారణమైన సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కార్మికులపై చిన్నచూపు చూస్తున్న అధికారులను చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రవి డిమాండ్ చేసారు. మైద%శీ% మహేష్ కుటుంబానికి నష్టపరిహారం కోటి రూపాయలకు పెంచాలని, పిల్లలకి మెరుగైన విద్య అందించాలని, తన భార్యకు మున్సిపాలిటీలో ఉ ద్యోగం ఇవ్వాలని కోరారు. ఒక రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లో అధికారుల అలసత్వం బాధ్యతారహిత్యంతో ఒక అమాయక, నిరుపేద దళిత కార్మికుడి నిండు ప్రాణం కోల్పోవటమే కాకుండా కుటుంబ పెద్దను కోల్పోయి ఆ కుటుంబం రోడ్డున పడిందని అన్నారు.మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతంగా సంబంధిత శాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని రవి కోరారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అరవపల్లి వెంకన్న, అధ్యక్షుడు మంగళపల్లి రామస్వామి, బి సోమయ్య వెంకట రామ నరసయ్య శ్రీరాములు ప్రశాంత్ శ్రీకాంత్ నవీన్ ఎలేంద్ర స్వరూప యాకమ్మ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ కాలనీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం



**ఘట్కేసర్ సెప్టెంబర్ 5 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అన్నప్రసాద కార్యక్రమం సాయి నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పోతుకూరి మల్లికార్జున రాజు, దేశం ప్రభాకర్, పోతుకోని శివ, దేశం జయరాం గౌడ్, ప్రశాంత్ రెడ్డి, కళ్లెం రాజు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతికి ప్రత్యేక పూజలు చేసిన శివరాత్రి స్వామి మీనా



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన శ్రీ ఉప్పల మల్లన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం పక్కన పాత వడ్డెర కాలనీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టి వరల్డ్ ప్రధాన చౌరస్తా యజమాని శివరాత్రి స్వామి మీనా దంపతులు గణపతికి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నామని. ప్రతిరోజు ఉదయం నుండి గణనాధునికి దీప దీప నైవేద్యాలు సమర్పిస్తూ. ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు అందరూ ఎంతో సంతోషంతో సాయంత్రం పూట డాన్సులు వేస్తూ కోలాటంతో భజన కీర్తనలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించిన బండి రమేష్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** గణేష్ నిమజ్జనానికి ఒక రోజు మిగిలి ఉండడంతో మండపాల వద్ద భక్తుల సందడి నెలకొంది. శుక్రవారం పలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు అన్నదానాలు నిర్వహించారు. టిపిసిసి అధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్, ఎన్ ఆర్ ఎస్ సి కాలనీ భగత్ సింగ్ నగర్, కెపిహెచ్బి కాలనీ మలేషియా టౌన్ షిప్, ఫోర్త్ ఫేస్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో స్థానిక నాయకులతో కలిసి సందర్శించుకున్నారు.విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం నిర్వాహకులను రమేష్ ఈ సందర్భంగా అభినందించారు. గణనాథుని పూజించడం ద్వారా ప్రతి వ్యక్తి జీవితంలోని విఘ్నాలు తొలగి అభివృద్ధి త్వరితగతిన సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అల్లాపూర్ డివిజన్లోని మిలాద్ ఉన్ నబి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జన్మదినము పురస్కరించుకుని ఆయన బోధనలు అనుసరిస్తూ ముస్లిం సోదర సోదరీమణులు సుఖసంతోషాలతో జీవించాలని ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను ప్రార్థిస్తున్నానని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు ఐలయ్య ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# విజయ సారీస్ మూడవ బ్రాంచ్ ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు




**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** విజయ సారీస్ వారి 3వ బ్రాంచ్ ప్రారంభోత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. విజయ సారీస్ ప్రొప్రైటర్ విజయ ఆహ్వానం మేరకు రాజేశ్వరరావు శుక్రవారం వివేకానంద కాలనీలో 3వ బ్రాంచ్ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా విజయ సారీస్ వారు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం రాజేశ్వరరావు కేక్ కట్ చేసి విజయ సారీస్ వారికి అభినందనలు తెలిపారు. రాజేశ్వరరావు మాట్లాడుతూ కష్టపడి వ్యాపార రంగంలో ముందుకు సాగుతున్న విజయ సారీస్ కుటుంబానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు,ఈ కొత్త బ్రాంచ్ ప్రజలకు మరింత సౌకర్యాలను అందించి, విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు.

# గణేష్ నిమజ్జనానికి వెళుతున్న భక్తులకు పలు సూచనలు చేసిన గంకడి శ్రీనివాస్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్,**
ధర్మసాగర్, సెప్టెంబర్ 05 (నమస్తే హైదరాబాద్):
శ్రీ గణేష్ నవరాత్రోత్సవాలను అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొని నిమజ్జనానికి తరలివెళుతున్న సందర్భంగా వారికి బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గంకిడి శ్రీనివాస్ రెడ్డి పలు సూచనలు చేశారు
విద్యుత్ వైర్ల విషయంలో జాగ్రత్తలు పాటించండి
రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో విగ్రహాలు తరలించవద్దు
చిన్న వాహనాల్లో భారీ విగ్రహాలు తరలించవద్దు
నిపుణులైన డ్రైవర్లను నియమించుకోండి
చెట్ల కొమ్మల అడ్డను ముందుగానే చూసుకోండి
రోడ్లపై గుంతలు ఉన్న చోట నెమ్మదిగా తరలించండి
నిమజ్జనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకండి
నిమజ్జనం కోసం కేటాయించిన మార్గాల ద్వారా మాత్రమే వెళ్లాలి
నిమజ్జన సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, భక్తిశ్రద్ధలతో నిమజ్జన ఉత్సవాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.



# గల్లీ క గణేష్ ఉత్సవ కమిటీ గణనాథుడి లడ్డు వేలం పాట..





**నమస్తే హైదరాబాద్(శేర్లింగంపల్లి న్యూస్)** గల్లిక గణేష్ ఉత్సవ కమిటీ నేతాజీ నగర్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిన్న రాత్రి జరిగిన లడ్డు వేలంపాటలో గణేశుని లడ్డూ బారి దార పలికింధి. మొదటి లడ్డు గుంటి యాదగిరి సాగర్ 210000 దక్కించుకోగా రెండవ లడ్డు దయాకర్ సాగర్ 108000 కి కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు లడ్డును వారికి అందచేసి అభినందనలు తేలిపారు.అనంతరం వినాయక అనుగ్రహం వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా వుండలని ఆ దేవునికి పూజలు నిర్వహించచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తేలిపారు.

# కొత్తగట్టు మల్లయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి ( నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో ఉపాధ్యాయుడు కొత్తగట్టు మల్లన్న సారథ్యంలో సర్వేపల్లి రాధాకృష్ణ పుట్టినరోజు పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరి ప్రధానోపాధ్యాయుడు దామెర శ్రీను తో పాటు, తన తోటి ఉపాధ్యాయులు చెల్కపల్లి వెంకన్న , జానయ్య ను శాలువా మరియు పూలమాలవేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తగట్టు మల్లన్న మాట్లాడుతూ దామెర శీను ప్రధానోపాధ్యాయుడిగా ప్రభుత్వ పరంగా కాక తన స్కూల్లో చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థులను, రాజకీయ నాయకులను, మేధావులను మరియు దాతల సహాయ సహకారంతో విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో కృషి చేస్తున్నారని కొనియాడారు అదేవిధంగా ఇటి కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న , పార్టీ నాయకులు కడెం లింగన్న , %దీ=ూ% పార్టీ సూర్యాపేట జిల్లా యూత్ నాయకులు కందుకూరి ప్రవీణ్, చేను శ్రీనివాస్ ,ఎండి ఖాసిం, భూక్య విజయ నాయక్, పోరెల్ల లక్ష్మయ్య, పులిమామిడి బిక్షం, ఎన్. రమేష్ కామ్రేడ్, పులిమామిడి సోమన్న, సంగపాక రవి, పల్లీల రంజిత్, కడెం మల్లయ్య, వెంకన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

# తిరుమలగిరిలో అయ్యప్ప దేవాలయం నిర్మాణ సంకల్ప పూజ

తిరుమలగిరి మండల కేంద్రంలో అయ్యప్ప దేవాలయం నిర్మాణం కొరకు శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సంకల్ప పూజలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక పూజారి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అయ్యప్ప స్వాములు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయం నిర్మాణం కోసం భూదాతలుగా కీర్తిశేషులు వీరవిల్లి వీర సోమయ్య కుమారులు రంగయ్య భద్రయ్యలు ముందుకొచ్చి వారు 13 50 గజాల భూమిని శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ కు విరాళంగా విచారని దీనికి అన్ని విధాలుగా మణికంఠ సహకరించారని ఆయన తెలిపారు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ గుడి నిర్మాణానికి దాతలు సహకరించాలని అదేవిధంగా అందరి సహాయ సహకారాలతో ముందుకెళ్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో తొర్రూర్ గురుస్వామి కృపాకర్ మరియు ఏబీఏపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ముత్యంరాజు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సంకపల్లి కొండల్ రెడ్డి మండల నాయకులు రవీందర్ రెడ్డి బిజెపి అధికార ప్రతినిధి వై దీన్ దయాల్ కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు గుండా భాస్కర్ రాజు శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చల్ల



యాకుబ్ రెడ్డి కోశాధికారి సురుగురు శ్రీనివాస్ సభ్యులు కట్కూరి ఉపేందర్ శ్రీరామ రవి శ్యామ్ శెట్టి శ్యామ్ కుమార్ వీరవెల్లి మణికంఠ గురుస్వాములు కంచర్ల శేఖర్ బేతోజు భాస్కర్ కడెం ఉపేందర్ ఈశ్వర్ కంబాల రాములు అశోక్ అయ్యప్ప భక్తులు పూర్వ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ కోలి ముదిరాజ్ సమాజ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుర్ర మహేందర్ ముదిరాజ్



**ఉప్పల్, సెప్టెంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** అఖిల భారతీయ కోలి ముదిరాజ్ సమాజ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బుర్ర మహేందర్ ముదిరాజ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రామంతపూర్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కే హనుమంతరావుకు కార్యదర్శి వెంకట్ నారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముదిరాజులు అంతా ఒకటై రాబోయే ఎన్నికల్లో 15% ఏ పార్టీ కేటాయిస్తే ఆ పార్టీకి పనిచేయాలని. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చెప్పిన మాటను నిలుపుకోవాలని ఆయన కోరారు. రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ముదిరాజ్లకు 15 శాతం సీట్లను కేటాయించాలని ఆయన కోరారు. ముదిరాజుల కోసం తన వంతు సహకారాలు అందిస్తారని మహేందర్ ముదిరాజ్ తెలిపారు. 50 నుంచి 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు మేమెంత మాకంత నినాదంతో ముందుకు సాగుతున్నామని రాబోయే రోజుల్లో బీసీడీ నుంచి ఏలోకి ముదిరాజులను చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షాన ముదిరాజులంతా ఏకమై ఉద్యమం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు హెచ్చరించారు .

# ఆపదంటే చాలు క్షణాల్లో వాలిపోతారు కొమ్మలపాటి

**నమస్తే హైదరాబాద్):** ఎదకూరపాడు నియోజకవర్గంలో ప్రజలకు ఆపదొస్తే నేనున్నానంటూ క్షణాల్లో వాలిపోతారు పల్నాడు జిల్లా అధ్యక్షులు పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అంతగా పెన వేసుకున్నారు నియోజకవర్గ ప్రజల హృదయాలలో నిరంతరం నియోజకవర్గంలో ఏదో ఒక మండలంలో ఆయన్ని ప్రజలు ఆహ్వానిస్తూనే ఉంటారు అనేక రకాల కార్యక్రమాలకు ఆయన తప్పకుండా నియోజకవర్గంలో హాజరవుతున్నారు పెదకూరపాడు నియోజకవర్గం అచ్చంపేట మండలం అంబడపూడి గ్రామంలో కొమ్మ వరపు దిబ్బయ్య కుమారుడు కొన్ని రోజుల క్రితం మరణించగా శుక్రవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించి నేనున్నానని భరోసా కల్పించి పార్టీ అండగా ఉంటుందని ధైర్యం నింపారు పల్నాడుజిల్లా కొమ్మాలపాటి శ్రీధర్ ఆయనతోపాటు నాయకులు కార్యకర్తలు ఉన్నారు



# ఉప్పల్ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 5( నమస్తే హైదరాబాద్):**గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని నిర్వహించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది.

మిత్ర ఫ్రెండ్స్ రెడ్డి గారి దేవేందర్ రెడ్డి అధ్వర్యం లో,పవన పుత్ర ఫ్రెండ్స్ ఆధ్వర్యం లో ఉప్పల్ బుర్జు వద్ద ఏర్పాటు చేసిన మండపాని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నా రజిత పరమేశ్వర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

# మధుకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీఆర్



**ఉప్పల్,సెప్టెంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ సెవెన్ హిల్స్ కాలనీ చెందిన మధుకర్ రెడ్డి తండ్రి మంగా రెడ్డి గురువారం రాత్రి మృతి చెందారు.

విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మధుకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

మాంగా రెడ్డి మృతి వారి కుటుంబానికీ తీరని లోటు అన్నారు

# వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ ఈటల రాజేందర్

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్**





**ఉప్పల్, సెప్టెంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హబ్సిగూడ డివిజన్ లోని గోఖలేనగర్ ,శ్రీనివాసపురం, వెంకట్ రెడ్డి నగర్,గణేశ్ నగర్ లలోఎర్పాటుచేసిన గణపతి మండపాలను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , భారతీయ జనతా పార్టీ రాష్ట ఉపాధ్యక్షులు ఎన్విఎస్ ప్రభాకర్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ లు ,సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వహకులు ఆతిథిలను శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు జరిగింది.ఈ కార్యక్రమంలో హబ్సిగూడ బిజెపి డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్, దేవసాని బాలచందర్,తిందేరు హనుమంతరావు, గడ్డం సాయికిరణ్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, దారం వెంకటేష్ గుప్తా, పీసరి శంకర్ ,ఆవుల సుధాకర్ సోమ శ్రీనివాస్ గుప్తా ,కోండేరు స్రవంతి తదితరులు పాల్గొన్నారు

# జీఎస్టీలో సంస్కరణలు.. పేద, మధ్యతరగతి ప్రజల్లో ఉపశమనం

**- బిజెపి నేత మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు**

**- కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల భవిష్యత్తుకు భరోసా!**



**ఉప్పల్, సెప్టెంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** జీఎస్టీ స్లాబుల్లో సవరణ చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై బిజెపి నాయకులు, మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు పేద, మధ్యతరగతి ప్రజల్లో ఉపశమ ఉపశ మనం కలిగిస్తుందని, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విషయంలో తీసుకున్న నిర్ణయం చాల మంచి దని, ఈ విధంగా ఇంకా సామాన్య ప్రజలకు మేలు చేసే ఎన్నో నిర్ణయా లు భవిష్యత్తులో తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ భారాన్ని తగ్గించడం ద్వారా సంస్కరణ నిర్ణయాలను ముందుకు తీసుకువచ్చారని, దీంతో పేద మధ్యతర గతి రైతులకు ఉపశమనం కలుగుతుందని చెప్పారు. విద్య, బీమాపై జీఎస్టీని పూర్తిగా తొలగించడంతో ప్రజలపై భారం ఉండదన్నారు. పేదల భవిష్యత్తుకు మరింత భరోసా కల్పించడా నికి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంస్కర ణలు దేశంలోని కోట్ల కుటుంబాల కష్టాలను తగ్గిస్తాయని, ప్రజల సంక్షేమం కోసం సంస్కరణలు తెచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు జీఎస్టీ కౌన్సిల్ కు కృతజ్ఞ తలు తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు దేశానికి నిజమైన దీపావళి బహు మతిగా నిలుస్తాయని అభివర్ణించారు. బిజెపి అధ్యక్షులు ఫనీంద్ర మాట్లాడుతూ అవినీతి లేని పాలన, దేశ ఆర్థిక వ్యవస్థను గాడి లో పెట్ట డమే కాకుండా పేద, మధ్యతరగతి దిగువ మధ్యతరగతి ప్రజల నిత్యా వసరాల వస్తువుల పై భారం తాగిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్లఎంతో ఊరట లభించిందన్నారు.

# వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, నాయకులు



**ఉప్పల్, సెప్టెంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ , మాజీ ఉప్పల్ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , మాజీ ఎమ్మెల్సీ కె . జనార్దన్ రెడ్డి , ఉప్పల్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ , జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ లు ఉప్పల్ నియోజకవర్గంలోని, పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

హెచ్ బి కాలనీ కాలనీ డివిజన్ - డివిజన్ అధ్యక్షుడు రాంప్రదీప్ ఆధ్వర్యంలో, శక్తి యూత్ అసోసియేషన్ బాలకిషన్ ఆధ్వర్యంలో
ఎన్టీఆర్ నగర్, కురువ సంఘం, బీరప్ప ఆధ్వర్యంలో
ఎన్టీఆర్ నగర్ , నాగి ఆధ్వర్యంలోమల్లపూర్ డివిజన్
విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సూర్య నగర్- శైలేష్ రెడ్డి ఆధ్వర్యంలో, ఏకదంతా యువత అసోసియేషన్ ఓల్డ్ మల్లాపూర్- రవీంద్ర సాగర్ ఆధ్వర్యంలో భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్
మల్లాపూర్ ఓల్డ్ విలేజ్, సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో
నాచారం డివిజన్ నేతాజీ యూత్ అసోసియేషన్- నాచారం విలేజ్, నవీన్ ఆధ్వర్యంలో
అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్- మల్కా ప్రకాష్ ఆధ్వర్యంలో, నవ చైతన్య అసోసియేషన్- రాఘవేంద్ర నగర్, పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపాలను వారు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు..

## ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్):** పట్టణంలో శుక్రవారం మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లింలు, హిందూ సోదర సోదరీమణులు కలిసి ఐక్యతకు నాంది పలికే ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ శాంతియుత వాతావరణంలో, మత సామరస్యానికి నిదర్శనంగా ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ముస్లిం సోదరులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జననం మానవాళికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ఆయన బోధనలు కేవలం ముస్లింలకే కాకుండా ప్రపంచ సమాజానికీ ఒక వెలుగుదీపమన్నారు. పవిత్ర ఖురాన్ రచన ద్వారా ఇస్లాం మతానికి, ఆచార సంప్రదాయాలకు నూతన దారిని చూపించారన్నారు. ఆయన జీవితమే త్యాగం, క్రమశిక్షణ, శాంతి, సహనం పాఠాలను మనకందించిందన్నారు. అదే విధంగా భారతదేశం అనేది హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మరియు అన్ని మతాలు కలసికట్టుగా జీవించే దేశమన్నారు. ఖురాన్, భగవద్గీత, బైబిల్ మానవ సమాజానికి శ్రేయస్సు చెప్పే గ్రంథాలన్నారు. కావలి పట్టణంలో ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉ త్సవాన్ని నిర్వహించడం సర్వమత సామరస్యానికి ప్రతీకని ఎమ్మెల్యే అన్నారు. ముస్లిం సోదరుల ఆహ్వానం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ, అందరూ పరస్పరం ప్రేమ, గౌరవాలతో జీవించాలని, సమాజంలో ఐక్యతను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, స్థానిక ప్రజలు, హిందూ సోదరులు, పట్టణ ప్రముఖులు విస్తృతంగా పాల్గొన్నారు.

# గణనాధుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





**ఉప్పల్, సెప్టెంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలలో బస్తీల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బీరప్ప గడ్డ, అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాధుని వద్ద, గణేష్ నగర్ లో, బీరప్ప గడ్డ మస్జిద్ వెనకాల వీధిలో, ఆనంద్ నగర్ ,వెంకటేశ్వర కాలనీలోని, చిల్కానగర్ గుట్టపై గణనాధుల మండపాలను సందర్శించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం అన్నదాన కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్ , మహమూద్,ఫోటో బాలు బింగి శ్రీనివాస్, శ్యామ్ బాలు బంటి తదితరులు పాల్గొన్నారు.

# గరుడ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమగ్న యాత్ర





**నమస్తే హైదరాబాద్ :** తోరూర్ మండల్ అమ్మపురం రోడ్డులో గల రామచంద్ర నర్సింగ్ హోమ్ ఆపోజిట్ లో గల వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా గణేష్ నిమగ్నం యాత్రను ఈరోజు అంగరంగ వైభవంగా శోభయాత్ర నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవరకొండ కిరణ్ తుమ్మనపల్లి అజయ్ శివరాత్రి మహేష్ దుగ్గల్ సోను శివరాత్రి ఆనంద్ అభి అమీర్ మహమ్మద్ పాషా శివరాత్రి వంశీ విశాంక్ సుశాంత శశాంక భక్తులతో కోలాటాలతో ఆనందంగా కార్యక్రమాన్ని ముగించారు

# తనకల్లు లో ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు..



**నమస్తే హైదరాబాద్ :** తనకల్లు మండలం ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి , జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. వారు మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ వారి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం మరియు జిల్లా, రాష్ట్ర , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రకటించడం ఉపాధ్యాయులకు ఎంతో గర్వకారణం అని వారి సేవలను కొనియాడం జరిగింది. అలాగే బాధ్యతగా పనిచేసే ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కూడా ఉత్తమ ఉపాధ్యాయుడేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి శివశంకర్, ఎస్ లక్ష్మి ప్రసాద్, ఎన్వీఎన్ ప్రసాద్, ఖాజా మొహిద్దిన రామచంద్ర, శివకుమార్.... తదితరులు పాల్గొన్నారు.

# “”జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం



**నమస్తే హైదరాబాద్ :** సెప్టెంబర్ 6ననల్గొండ జిల్లా త్రిపురారం మండలం కంప సాగర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మలిగంటి వెంకటేశ్వర్లు నిన్న జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో కలెక్టర్ ఇలా త్రిపాటి గారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, ఎంపీ రఘువీర్ రెడ్డి గారు మరియు డీఈఓ బిక్షపతి గారి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మలికంటి వెంకటేశ్వర్లు సారు గారిని పాఠశాల అధ్యాపకులు మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది చంద్రబాబు ప్రభుత్వం. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారికి 25 లక్షల వరకూ హెల్త్ పాలసీ వర్తించేలా చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని కోటి 63 లక్షల కుటుంబాలకు ఈ నిర్ణయంతో ప్రయోజనం కలగనుంది.

యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఆంధ్రప్రదేశ్ కేబినెట్ ఆమోదముద్ర వేసింది. రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవా పథకం కింద యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ విధానంలో ఒక్కో కుటుంబానికి ఏడాదికి 25లక్షల రూపాయల వరకూ ఉచిత చికిత్సలు అందుతాయి. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# ఘనంగా కోదండరాం సార్ జన్మదిన వేడుకలు

- పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన జన సమితి నేతలు
-సర్వమత పెద్దల ఆశీర్వాదం తీసుకున్న కోదండరాం
-భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యమకారులు.





**హైదరాబాద్, సెప్టెంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ ఉద్యమ రథసారథి తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాంపల్లి పార్టీ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొదటగా సర్వమత పెద్దల ఆశీర్వాదం కోదండరాం స్వీకరించారు. పార్టీ కార్యకర్తల అభిమానుల సమక్షంలో కోదండరాం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కోదండరాంను పలువురు శాలువలతో, పుష్పగుచ్చాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలు సమాజ సేవ కోసం, సమాజంలో మరింత బాధ్యతను పెంచే విధంగా చేశాయని కోదండరాం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. కోదండరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, మహిళా జన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, యువజన జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాషా, విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్, బీసీ జన సమితి అధ్యక్షుడు జస్వంత్ కుమార్, కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ ఆకుల శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధారసత్యం, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, జన సమితి నాయకులు సర్దార్ వినోద్ కుమార్, కార్యాలయ ఇంచార్జ్ హనుమంత రెడ్డి, మహిళా జన సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పుష్పలీల, నాయకులు జైపాల్ రెడ్డి , మెరుగు శ్రీనివాస్ యాదవ్, లక్ష్మణ్, సయ్యద్ ఇస్మాయిల్, హనుమంత్ గౌడ్, రమేష్, అజయ్ గౌడ్, వెంకటయ్య, రవీందర్ యాదవ్ సురేష్, భాష, సాయి, దయాకర్, జహీర్, బాలరాజు, వీరన్న తదితరులు ఉన్నారు.

శుభాకాంక్షలు తెలియజేసిన ఉద్యమకారులు

తెలంగాణ ఉద్యమకారుల సంఘాల నేతలు చీమ శ్రీనివాసరావు నేతృత్వంలో పలువురు ఉద్యమకారులు కోదండరాం నివాసం వద్ద ఆయనకు పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యమకారుల జేఏసీ నాయకులు రామగిరి ప్రకాష్, లాలయ్య నేతృత్వంలో మరో ఉద్యమకారుల సంఘం నేత మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఉద్యమకారులు కోదండరాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉప్పల్ బగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- పూజా కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది





**ఉప్పల్, సెప్టెంబర్ 5 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ కమ్యూనిటీ కమ్యూనిటీ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రత్యేక పూజ కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ , ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , హెచ్ఎండిఏ మాజీ కమిషనర్ (ఐఏఎస్) చిరంజీవులు , నాంపల్లి కోర్టు సెషన్ జడ్జ్ సాయి భూపతి , ఉప్పల్ ఎలక్ట్రిసిటీ ఎస్ఈ ప్రతిమా సోహ, డిఈ సుబ్బారావు , ఏడిఈ దశరథ్ , ఏఈ కిరణ్,

ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ స్టాఫ్, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని గణేష్ మండపం సందర్శించి స్వామి వారిని దర్శించుకుని.. ఆ విఘ్నేశ్వరుని దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దేవాదుల లేకపోతే జనగామ జిల్లా ఎడారిగా మారేది

## -ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







**నమస్తే హైదరాబాద్ :** లింగాల ఘనపూర్ మండలం నవాబ్ పేట రిజర్వాయర్ నుండి నీటి విడుదల కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల్ల కిరణ్ కుమార్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. రిజర్వాయర్ గేట్లను ప్రారంభించి నీటిని విడుదల చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ఆనాడు దేవాదుల నిర్మాణం దేవతలకే సాధ్యం కాదని అన్నారు. ఈనాడు దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేది. రైతుల కోసం ఈ ప్రాజెక్టు ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కట్టుబడి ఉంది” అని తెలిపారు. గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ పాలసీ. అందులో భాగంగానే దేవాదుల ప్రాజెక్టు మిగిలిన పనులకు పెద్దపీట వేస్తున్నాం. దేవాదుల మూడో దశలో ఆరవ ప్యాకేజీ సవరించిన అంచనాలకు క్యాబినెట్ ఆమోదం లభించింది. రూ.1015 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ పనులు పూర్తైతే నాలుగు నియోజకవర్గాల్లో 78 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా మూడు మండలాల్లో 43 వేల ఎకరాలు లాభపడతాయి. దేవరుప్పుల, లింగాల ఘనపూర్, గుండాల మండలాల్లో ఒక్క పంటకే కాకుండా రెండు పంటలకు సాగునీరు అందించగలుగుతాం. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు విడుదల అవుతుంది కాబట్టి రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, దేవాదుల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఈఈలు, ఆర్డీవోలు, తహసీల్దార్, ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..

నీటి విడుదలతో ప్రాంతీయ రైతుల్లో ఆనందం నెలకొంది..

# అబ్బిడి లక్ష్మారెడ్డి సంవత్సరికం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు...





**నమస్తే హైదరాబాద్ :** -వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి తండ్రి అబ్బిడి లక్ష్మారెడ్డి సంవత్సరికం సందర్భంగా ఏర్పాటుచేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయాలని తనకల్లు చౌడేశ్వరి ఆలయంలో పూజాలు నిర్వహించిన మండలకన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి వైసీపీ నాయకులు





**నమస్తే హైదరాబాద్ :** కదిరి నియోజకవర్గం ఇంచార్జ్ బిఎస్ మక్బూల్ ఆదేశాలతో మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి అధ్యర్యంలోఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి కోఆర్డినేటర్, రాజంపేట పార్లమెంట్ సభ్యుల పీవీ మిథున్ రెడ్డి కి తొందరగా బెయిల్ మంజూరు కావాలని శుక్రవారం సాయంత్రం 5 గంటలకు తనకల్లు శ్రీ చౌడేశ్వరి దేవస్థానం నందు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేశాయ్ భక్తవత్సల రెడ్డి, దేశాయ్ సంజీవ్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, క రే నరేంద్ర, బి ఎస్ నిజాం, బి ఎస్ కలం,మహిళా విభాగం విజయలక్ష్మి సానే శంకర్ రెడ్డి,సూరి,బాబ్జాన్, ఇక్బాల్, ముస్తఫా, బయరెడ్డి,శంకర, అమీర్, లక్ష్మి రెడ్డి, చంద్ర మోహన్, లక్ష్మి పతి, నాయకులు, ప్రకాష్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలలో ఉండే నాయకుడు కొమ్మాలపాటి నల్ల మేకల వెంకటేశ్వర్లు



**నమస్తే హైదరాబాద్ :** నాయకుడు ప్రజలతోనే ఉండాలని అన్నారు అచ్చంపేట తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు నల్ల మేకల వెంకటేశ్వర్లు అలాంటి నాయకుడు డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ అని తెలిపారు ఆయనకు ఎంత బిజీగా ఉన్నా అచ్చంపేట మండలంలో కానీ నియోజకవర్గంలో గాని కార్యకర్తలు కష్టం వస్తే క్షణాల్లో డైరెక్ట్ గా మండలంలోని గ్రామానికి వారి స్వగృహానికి హాజరయ్యే పరామర్శించి మంచి చెడ్డలు తెలుసుకొని తన సొంత డబ్బులతో ఆర్థిక సహాయం అందించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించే ధైర్యం నింపే నాయకుడు మంచి మనసున్న వాడు కొమ్మలపాటి శ్రీధర్ అన్నారు కోనూరులో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరు లక్ష్మీనారాయణ అనారోగ్యం పాలైతే ఒక లక్ష్మీనారాయణ కాదు ఏ ఒక్క కార్యకర్త కూడా ఇబ్బందని తెలిస్తే వెంటనే హాజరయ్యి పరామర్శించే వ్యక్తి కొమ్మలపాటి అని గర్వంగా చెప్పారు ఆయన ఎక్కడున్నా పెదకూరపాడు ప్రజల హృదయాల్లో ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పెదకూరపాడు నియోజకవర్గంలో తీరని బంధం నాది కొమ్మలపాటి

**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గంలో తీరని బంధం నాది అని అన్నారు పల్నాడు జిల్లా తెలుగుదేశపార్టీ అధ్యక్షులు మాజీ పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ నేను ఎక్కడున్నా నా అనుకునే వాళ్ళు నేను వాళ్ళ వాన్ని అనుకునే వాళ్ళు నా గుండెల్లో ఉంటారని అన్నారు నియోజకవర్గంలో ప్రజలు పిలిస్తే ఏ కార్యక్రమానికి రమ్మన్నా వెంటనే వస్తానని విసుకు చెందనని పెదకూరపాడు నియోజకవర్గం తనకు రాజకీయ బిక్ష పెట్టిన తల్లి లాంటిదని అన్నారు మొన్న కోసూరు నాయకులు సైదా కి అనారోగ్యంతో బాధపడితే అమృత హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు శ్రీధర్ కి ఎన్ని బిజీ పనులు ఉన్నా కార్యకర్తలు క్షేమం కొరకు ముఖ్యంగా స్పందిస్తుంటారు పరిస్థితులు బట్టి తన సొంత డబ్బులు తో ఆర్థిక సహాయం ఆయన నియోజకవర్గంలో అడుగుపెట్టిన అప్పటి నుండి ఇప్పటివరకు అందిస్తూనే ఉన్నారు పెదకూరపాడు నియోజకవర్గంలో ఆయన సొంత సొమ్ము తిన్నవారు అంటే లేరు తీరుమారకుండా ఎప్పటికీ అలానే తమ స్వభావం కొనసాగిస్తున్నారు ఆయన ఎక్కడున్నా పెదకూరపాడు నియోజకవర్గంలో ఎవరు పిలిచినా వెంటనే హాజరవుతారు కొమ్మలపాటి ఇందులో భాగంగా నియోజకవర్గంలోని అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరీ లక్ష్మీనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్లి ఆయన నీ పరామర్శించి ధైర్యం చెప్పారు కొమ్మలపాటి శ్రీధర్ భయపడవద్దు బాబాయ్ ఎప్పుడైనా ఎక్కడైనా పిలిస్తే పలికే కొమ్మలపాటి ఉంటాడని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు ఆయన వెంట అచ్చంపేట మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పొగాకు నిల్వల కొనుగోలు వేగవంతం చేయండి: ఎమ్మెల్యే ఏలూరి



**నమస్తే హైదరాబాద్ :** బర్లీ పొగాకు నిల్వల కొనుగోలు ప్రక్రియన వేగవంతం చేసి రైతులకు అండగా నిలవాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను కోరారు. శుక్రవారం వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చెన్నను ఎమ్మెల్యే ఏలూరి కలిశారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోలు, నిధులు జమ, యూరియా నిల్వలు, తదితరు అంశాలపై మంత్రితో ఎమ్మెల్యే ఏలూరి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంతో రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషి అమోఘం అన్నారు. రైతులకు నల్ల బర్లీ పొగాకు కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, వేగవంతం చేసి ప్రతి రైతు పంటను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు చేసిన పొగాకును నిల్వ చేసేందుకు గోదాములను వేగంగా గుర్తించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఇప్పటివరకు సుమారు రూ.110 కోట్ల విలువైన బర్లీ పొగాకు కొనుగోలు చేయడం జరిగిందని ప్రభుత్వం రూ. 54 కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. పిఎసిఎస్ ల ద్వారా యూరియాను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా బర్లీ సాగును నిషేధిస్తున్నామని దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా మొక్కజొన్న , శనగ, కంది, మినుము, పెసర సాగు చేసేలా సబ్సిడీపై విత్తనాలు అందించేలా చొరవ చూపాలని మంత్రిని ఎమ్మెల్యే ఏలూరి కోరారు.

# శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం:

## - శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు:



**నమస్తే హైదరాబాద్ :**, ,శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శుక్ర వారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం,తుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# కామినేని పద్మజకు జిల్లా ఉత్తమప్రధానోపాధ్యాయురాలు అవార్డు



**నమస్తే హైదరాబాద్ :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని తిక్కన భవన్ లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు అవార్డును పద్మజ అందుకున్నారు. ఎంపిపిఎస్ వెంకటాద్రిపాలెం (హెచ్‌పి) ప్రధాన ఉపాధ్యాయురాలు గా పని చేస్తున్నారు. నెల్లూరు జిల్లా విద్యా శాఖ అధికారులు కార్యక్రమంలో పాల్గొని పద్మజను సన్మానించారు. ఈ సందర్భంగా పద్మజను ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.



**నమస్తే హైదరాబాద్ :** నూజెండ్ల మండలం వి.అప్పాపురం %ంఎ% కాలనీ లో తూమాటి నాగయ్య, పూన్నమ్మ దంపతులు 70 సంవత్సరాల వృద్ధులు అన్నానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు. అరుంధతి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 %ఎస్త్ర%లు బియ్యం నిత్య అవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుంధతి సేవ ఫౌండేషన్ అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ద్వారగ గత 15 సంత్సరాలనుండి స్కూల్ పిల్లలకు పుస్తకాలు,పలకలు,ఇల్లు కాలిపోయిన వారికి బట్టలు, బియ్యం, నిత్య అవసర సరుకులు ఇవ్వటం జరిగింది అని అన్నాడు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ సంఘం ఉప అధ్యక్షులు గర్నెపూడి ఈశ్వరయ్య, సెక్రటర్ కట్టేంపూడి భర్ణ, ఈ సంఘం జాయింట్ సెక్రేటరు శిఖ రామయ్య, దారివేముల దాసు,శిఖ కోటేశ్వరరావు, నాలేగపల్లి నాగయ్య, పెదిటి బాల, పత్ర లింగయ్య, పత్ర రాంబాబు,దాసరి జాను తరితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉండాలి!



**నమస్తే హైదరాబాద్ :** ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శుక్రవారం రాత్రి ఎస్సై ఖాదర్ భాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న ఎరువుల నిలువలను ఆయన పరిశీలించారు. రైతులకు అందుబాటులో నిత్యం యూరియా ఉండాలని ఎస్సై సూచించారు. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఖాదర్ బాషా హెచ్చరించారు. అక్రమంగా ఎరువులు బ్లాక్ లో అమ్మితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# సినిమా



## ఘాటి మూవీ రివ్యూ..

ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లోని కొండల్లో గంజాయి పెంపకం జరుగుతూ ఉంటుంది. వాటిని కుందల బ్రదర్స్ అయిన కుందల నాయుడు (చైతన్య రావు), కాస్టాలా నాయుడు (రవీంద్ర విజయ్) డామినేట్ చేస్తూ ఉంటారు. వాళ్ల చేతిలోనే ప్రభుత్వం కూడా ఉంటుంది. అదే కొండప్రాంతాల్లో ఘాటి పని చేసుకుంటూ ఉంటారు శీలావతి (అనుష్క), దేశి రాజు (వెంకట్ ప్రభు). అయితే ఒకసారి కుందల బ్రదర్స్ కు వ్యతిరేకంగా బిజినెస్ మొదలు పెడతారు ఘాటీలు. వీళ్ళందర్నీ పట్టుకోవడానికి ప్రయత్నించే పోలీస్ ఆఫీసర్ (జగపతిబాబు) ఒకరు ఉంటారు. వీళ్ళందరి మధ్య జరిగే బిజినెస్ పోరాటమే ఘాటీ సినిమా కథ..

కథనం:

మామూలుగా క్రిష్ సినిమాలలో కథ పాతగానే ఉన్న కథనం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. కానీ ఘాటి సినిమాలో ఈ రెండు పెద్దగా కనిపించలేదు. పుష్పలో ఎర్రచందనం దుంగల దగ్గరే ఆగిపోయాడు సుకుమార్.. ఘాటిలో ఏకంగా గంజాయి వనమే సృష్టించారు క్రిష్, అనుష్క.. క్రిష్ తీసుకున్న లైన్ బాగుంది.. కానీ స్క్రీన్ ప్లే అంతగా ఆకట్టుకోలేదు.. ఫస్టాఫ్ చాలా వరకు నెమ్మదిగా వెళ్ళింది.. సెకండ్ హాఫ్ వేగం పెంచిన అప్పటికే కథలో వేగం తగ్గిపోయింది.. మామూలుగా క్రిష్ సినిమాలలో తెలియని మ్యాజిక్ ఒకటి ఉంటుంది. కొండ పొలం మినహా మిగిలిన అన్ని సినిమాలలో అది కనిపిస్తుంది.. ఘాటిలో ఆ మ్యాజిక్ మిస్ అయిందేమో అనిపించింది. ఇది ఇంట్రెస్టింగ్ అని చెప్పుకోవడానికి సినిమాలో పెద్దగా ఏమనిపించలేదు. సెకండ్ హాఫ్ లో అనుష్క యాక్షన్ మోడ్ మొదలైన తర్వాత..అక్కడక్కడ కొన్ని సీక్వెన్స్ లు అదిరిపోయాయి.. బ్యాక్గ్రౌండ్ స్కోర్ ఈ సీన్స్ ను మరింత ఎలివేట్ చేసింది.. చేసే తప్పులన్నీ చేసి.. చివరికి ఇది తప్పు అని చెప్పినట్టు ఉంటుంది ఈ సినిమా.. చాలావరకు అనవసరపు సన్నివేశాలు ఉన్నట్టు అనిపించింది.. దానికి తోడు సాగదీసిన స్క్రీన్ ప్లే కూడా ఘాటి మీద ఎఫెక్ట్ బాగానే చూపించింది.

నటీనటులు:

అనుష్క నో డౌట్ అదరగొట్టింది.. ఆమె యాక్షన్ సీన్స్ కు థియేటర్ రీ సౌండ్ వచ్చింది. విక్రమ్ ప్రభు బాగా చేశాడు.. ఆయన ఉన్నంతసేపు అనుష్క లీడ్ తీసుకోలేదు. ఆయన క్యారెక్టర్ కూడా బాగుంది. జగపతిబాబు క్యారెక్టర్ కు ఫినిషింగ్ కరెక్ట్ గా ఇవ్వలేదు క్రిష్. రవీంద్ర విజయ్ విలన్ గా ఆకట్టుకున్నాడు. మరో విలన్ గా అత్యంత క్రూరంగా కనిపించాడు చైతన్య రావు. ఈ సినిమా కచ్చితంగా ఆయనకు బాగా హెల్ప్ అవుతుంది. మిగిలిన వాళ్లంతా తమ తమ పాత్రలకు న్యాయం చేశారు.

టెక్నికల్ టీం:

విద్యాసాగర్ అందించిన సంగీతం బాగుంది. పాటలు కూడా పర్లేదు. బ్యాక్గ్రౌండ్ స్కోర్ బాగానే కుదిరింది. ఎడిటింగ్ మాత్రం చాలా వీక్. ఫస్టాఫ్ చాలా అంటే చాలా నెమ్మదిగా వెళ్ళింది. సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది. కొండ ప్రాంతాలను చాలా బాగా చూపించారు. దర్శకుడు క్రిష్ లైన్ బాగానే తీసుకున్న స్క్రీన్ ప్లే విషయంలో బాగా తెరపడ్డాడు అనిపించింది. నిర్మాణ విలువలు బాగున్నాయి.





## ప్రతిరోజూ నాలుగు వేప ఆకుల్ని తింటే..

వేప చెట్టులోని ప్రతిభాగం ఆరోగ్యానికి అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే పూర్వ కాలం నుండి ఆయుర్వేదంలో వేప ఆకులను వివిధ చికిత్సలో భాగంగా ఉపయోగిస్తుంటారు. వే ఆకులు, కాండం, వేర్లు అన్ని కూడా ఆరోగ్యానికి, అందానికి పుష్కలమైన మేలు చేస్తాయి. ప్రతి రోజూ నాలుగు వేప ఆకుల్ని తినే వారిలో శరీరంలో ఉన్న అనేక రోగాల నుంచి శాశ్వత ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేప ఆకులు తినటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం%ొ

%వేప ఆకు రుచిలో చేదుగా ఉంటుంది. కానీ ఆరోగ్యానికి కూడా అంతే మేలు చేస్తుంది. వేప ఆకులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. దీని వినియోగం అనేక రకాల వ్యాధులను నివారిస్తుంది. చైత్ర మాసం అంతటా తాజా వేప ఆకులను తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తం శుభ్రపడుతుంది. బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడే శరీరం సామర్థ్యం పెరుగుతుంది. ఇందులో అనేక ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, వేప ఆకులను సరైన మొత్తంలో తినాలని తెలుసుకోవడం కూడా ముఖ్యం.

చైత్ర మాసంలో కృష్ణ పక్షం, శుక్ల పక్షం ఉంటాయి. శుక్ల పక్షంలో వేప ఆకుల వినియోగం ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. శుక్ల పక్షంలో చంద్రుని కాంతి పెరుగుతుంది. అందువల్ల శుక్ల పక్షంలో ప్రతిరోజూ నాలుగు తాజా ఎర్రటి వేప ఆకులను నమిలి తినాలి. పూర్తిగా ఆకుపచ్చ వేప ఆకుల కంటే తాజా ఎర్రటి వేప ఆకులు చాలా రెట్లు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

వేప ఆకులు తినడం వల్ల కలిగే అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే, వేప ఆకులు తినడం వల్ల శరీరంలోని పిత్త సంబంధిత రుగ్మతలన్నీ పూర్తిగా తొలగిపోతాయి. చైత్ర శుక్ల పక్షంలో ప్రతిరోజూ నాలుగు వేప ఆకులు తినడం వల్ల అన్ని రకాల చర్మ సంబంధిత సమస్యలలో గొప్ప ఉపశమనం లభిస్తుంది. దీనితో పాటు, మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయి కూడా నియంత్రించబడుతుంది. వేప ఆకులు తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. పైల్స్ వంటి వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుంది.

బెల్లీ ఫ్యాట్ సమస్యల్ని వేప ఆకుల్లోని గుణాలు దూరం చేస్తాయి. ప్రెగ్నెంట్ మహిళలకు ఒక నేచురల్ శక్తిని ఇవ్వడంలో వేప ఎంతగానే ఉపయోగ పడుతుంది. ఒత్తిడి, మానసిక కుంగు బాటు సమస్యల్ని వేప ఆకులు పూర్తిగా నయం చేస్తుంది. జుట్టు రాలిపోవడం, తెల్ల జుట్టు సమస్యల్నికూడా వేప దూరంచేస్తుంది. పీరియడ్స్ సమయంలో కడుపు నొప్పి, బ్లీడింగ్ సమస్యల్ని వేపలోని గుణాలు దూరం చేస్తాయి. చుండ్రు సమస్యలు వేప ఆకుల్ని తినేవారిలో శాశ్వతంగా దూరమౌతుంది. అందుకే సీజన్‌తో పనిలేకుండా ప్రతి రోజూ నాలుగు వేప ఆకులు పరగడుపున తింటే ఈ లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.



## ఖాళీ కడుపుతో యాలకులు వాడుతున్నారా..?

పచ్చి యాలకులను సుగంధ ద్రవ్యాలలో రాణిగా పిలుస్తారు. యాలకుల సువాసన వంటకాలకు మంచి సువాసనను అందిస్తుంది. యాలకులు అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాలలో ఒకటి. కానీ ఆహారం, పానీయాల రుచిని పెంచడమే కాకుండా, ఆయుర్వేదంలో కూడా యాలకులను ఉపయోగిస్తారని మీకు తెలుసా.? యాలకులు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే అనేక పోషకాలను కలిగి ఉంటాయి. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో 2 యాలకులు తింటే లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.

యాలకులు పరగడపున తీసుకుంటే జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది. ఇది కడుపులో గ్యాస్ అజీర్తిని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు కూడా మంచి రెమిడీ. యాలకులు నోటి దుర్వాసనను కూడా పోగొడతాయి. యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు గుండెను కాపాడతాయి. దీంతో నోట్లు ఉన్న చెడు బ్యాక్టిరియాను కూడా చంపేస్తుంది. యాలకులు రక్తపోటును కూడా నియంత్రిస్తాయి. గోరువెచ్చని నీటిలో యాలకుల పొడి వేసి పరగడుపున తాగాలి.

ఏలకుల నీరు కడుపుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గ్యాస్, అజీర్ణం, ఉబ్బరం, చికాకు వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో యాలకుల నీరు తాగడం వల్ల కడుపు శుభ్రంగా ఉంటుంది. జీర్ణవ్యవస్థను సక్రియం చేస్తుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరాన్ని హానికరమైన మూలకాల నుండి విముక్తి చేస్తుంది. జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. యాలకుల నీరు కడుపులో వాపును కూడా తగ్గిస్తుంది. కడుపు తేలికగా, సౌకర్యవంతంగా ఉంటుంది.నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఉదయం ఖాళీ కడుపుతో యాలకుల నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది కేలరీలను బర్న్ చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఇది శరీర కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. యాలకుల నీటిని తాగడం వల్ల శరీరం నుండి విష పదార్థాలు తొలగిపోయి శరీరం శుభ్రంగా, తాజాగా అనిపిస్తుంది. ఏలకుల నీరు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. యాలకులలో పొటాషియం, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి.

## భారత్‌తో మ్యాచ్‌కు ముందే రెచ్చిపోయాడుగా

ఆసియా కప్‌లో సల్మాన్ అఘా నేతృత్వంలోని పాకిస్తాన్ జట్టు సెప్టెంబర్ 12న ఓమన్‌తో తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. ఆ తర్వాత భారత్‌తో తలపడనుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు, ఒక పాకిస్తాన్ బ్యాటర్ ప్రమాదకరమైన ఫామ్‌ను సాధించాడు. ఈ తుఫాన్ బ్యాటర్ ఇటీవల యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో తన తుఫాను బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. 175 స్ట్రైక్ రేట్‌తో బౌలర్లను ఓడించడమే కాకుండా, ఒకే ఓవర్‌లో 5 ఫోర్లు కొట్టడం ద్వారా ప్రదర్శనను కూడా దోచుకున్నాడు.డేంజరస్ ఫామ్‌లో.. నిజానికి ఈ బ్యాట్స్‌మన్ పాకిస్తాన్ ఓపెనర్ ఫఖర్ జమాన్. యూఏఈలో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, యూఏఈ మధ్య జరుగుతున్న టీ20 అంతర్జాతీయ ట్రై సిరీస్‌లో 5వ మ్యాచ్‌లో ఫఖర్ జమాన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. మూడవ స్థానంలో బ్యాటింగ్ చేసిన ఫఖర్ జమాన్ 44 బంతుల్లో 77 పరుగులు చేశాడు. ఈ పాకిస్తాన్ ఓపెనర్ 175 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. ఇందులో 10 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. గొప్ప విషయం ఏమిటంటే ఇన్నింగ్స్ చివరి వరకు, ఏ యూఏఈ బౌలర్ కూడా అతన్ని అవుట్ చేయలేకపోయాడు.

ఒకే ఓవర్‌లో 5 ఫోర్లు..

ఫఖర్ జమాన్ ఒక బౌలర్‌ను వెంబడించి తన ఓవర్‌లో వరుసగా ఫోర్లు కొట్టాడు. నిజానికి, ఇది మొదటి ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ముహమ్మద్ జావద్ ఉల్లా బౌలింగ్ చేస్తున్నప్పుడు జరిగింది. ఫఖర్ జమాన్ మొదటి బంతికి రెండు పరుగులు చేశాడు. ఆ తర్వాత, అతను వరుసగా 5 బంతుల్లో 5 ఫోర్లు కొట్టాడు. ఈ విధంగా, అతను ఈ చివరి ఓవర్‌లో 22 పరుగులు చేశాడు. దీని ఆధారంగా, పాకిస్తాన్ 5 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసి మ్యాచ్‌ను 31 పరుగుల తేడాతో గెలుచుకుంది. ఫఖర్ జమాన్ ఈ ఫామ్‌లో ఉండటం ఆసియా కప్ పరంగా పాకిస్తాన్‌కు శుభవార్త.ఆసియా కప్‌నకు పాకిస్తాన్ జట్టు: సల్మాన్ అఘా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారీస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలాత్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారీస్ (వికెట్ కీపర్), మహ్మద్ నవాజ్, మహ్మద్ షాహఫ్‌జాబ్, సలీమ్‌జాదా ఫర్హాన్, మహ్మద్ షాహఫ్జా ఫర్హాన్, సలీం సుఫియాన్ ముఖీమ్.



## ఆ విషయంలో శుభ్మన్ గిల్ అంత వీకా..

ఆసియా కప్‌నకు ముందు శుభ్మన్ గిల్‌ను టీ20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. కానీ, దుబాయ్‌లో అతని బ్యాట్ పంజా విప్పుతుందా? గత ఆసియా కప్‌లో, ఈ ఆటగాడు భారత జట్టు తరపున అత్యధిక పరుగులు చేశాడు. కానీ, ఈసారి అతను ఈ ఘనత సాధించడం అంత సులభం కాదని తెలుస్తోంది. దీనికి కారణం దుబాయ్ పిచ్, ప్రత్యర్థి జట్టు బౌలర్లు ఉపయోగించుకోగల బలహీనత. శుభ్‌మాన్ గిల్ ఏ అంశంలో బలహీనంగా ఉన్నాడు. దుబాయ్‌లో అతను ఎందుకు విఫలమయ్యాడు. మొత్తం నిజం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

శుభ్‌మాన్ గిల్ బలహీనత..

ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ గొప్ప ఫామ్‌లో ఉన్నాడు. ఐపీఎల్ తర్వాత ఇంగ్లాండ్ పర్యటనలో అతను పరుగులు చేస్తున్నాడు. కానీ, దుబాయ్‌లో పరుగులు సాధించడం అతనికి అంత సులభం కాదు. ఎందుకంటే, అక్కడి పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. గిల్ టెక్నిక్ బాగున్నందున స్పిన్నర్లపై బాగా ఆడతాడని అందరికీ తెలుసు. కానీ, ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే టీ20 ఇంటర్నేషనల్‌లో స్పిన్నర్లపై శుభ్‌మన్ గిల్ ప్రదర్శన చాలా పేలవంగా ఉంది.

స్పిన్నర్లపై శుభ్‌మాన్ గిల్ పరిస్థితి దారుణం..

అంతర్జాతీయ టీ20లో శుభ్‌మాన్ గిల్ స్పిన్నర్లపై 18 ఇన్నింగ్స్‌ల్లో 190 పరుగులు చేశాడు. స్పిన్నర్లపై అతని సగటు కేవలం 19. ఇది మాత్రమే కాదు, ఈ ఆటగాడి స్ట్రైక్ రేట్ కూడా కేవలం 125. ఆసియా కప్‌లో శుభ్‌మాన్ గిల్ పరిస్థితి అలాగే ఉంటే, అతనికి కష్టం అవుతుంది. ఆసియా కప్ సమయంలో స్పిన్నర్లు కీలక పాత్ర పోషిస్తారు. ఈ సమయంలో దుబాయ్ పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. పెద్ద విషయం ఏమిటంటే ప్రత్యర్థి జట్లు పాకిస్తాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రపంచ స్థాయి స్పిన్నర్లు ఉన్నారు. ఇటువంటి పరిస్థితిలో, శుభ్‌మాన్ గిల్ తన బలహీనతపై పని చేయాల్సి ఉంటుంది.ఐపీఎల్‌లో సత్తా..

అయితే, శుభ్‌మాన్ గిల్ %ఖూా% 2025లో స్పిన్నర్లపై చాలా బాగా రాణించాడు. గిల్ %ఖూా% 2025లో మొత్తం 650 పరుగులు చేశాడు. అందులో అతను స్పిన్నర్లపై 270 పరుగులు చేశాడు. ఈ ఆటగాడికి స్పిన్నర్లపై 163 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్ ఉంది. అతని సగటు కూడా 135. %ఖూా% 2025లో అతను స్పిన్నర్లపై రెండుసార్లు మాత్రమే ఔటయ్యాడు. గిల్ స్పిన్నర్లపై తన ఆటను మెరుగుపరుచుకున్నాడని స్పష్టంగా తెలుస్తుంది. ఇప్పుడు దానిని ఆసియా కప్‌నకు తీసుకెళ్లడం మిగిలి ఉంది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..